క్లుప్తంగా

పంటల నమోదు వివరాలను సరిచూసుకోండి



రైతులకు పంట నమోదు వివరాలను వెల్లడిస్తున్న ఏఓ మల్లేష్‌కుమార్

సి.బెళగల్: మండలంలో 2023 ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటల వివరాలను నమోదు జాబితాలోని రషీద్‌లను సరిచూసుకోవాలని ఏఓ మల్లేష్ కుమార్ సూచించారు. ముడుమాల, కొండాపురం గ్రామాలలోని సచివాలయాలు, ఆర్బీకేలలో సందర్శించి పంట నమోదు జాబితాలను పరిశీలించారు. అదేవిధగా రైతులకు పంట నమోదు రషీద్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రసీదు మేరకు వివరాలను మరోమారు పరిశీంచుకోవాలని సూచించారు. రషీద్‌లలో వివరాలలో లోపాలు ఉంటే వ్యవసాయ సిబ్బంది దృష్టికి తీసుకరావాలన్నారు. అనంతరం ఆయా గ్రామాలలోని ఆర్బీకేలను ఏఓ తనిఖీ చేసి రికార్డులను, ఎరువులు, మందుల నిల్వలను పరిశీలించారు.

ఆక్రమణల తొలగింపు

ఓర్వకల్లు: జాతీయ రహదారికి ఇరువైపులా అక్రమంగా నిర్మించిన కట్టడాలను గురువారం తొలగించినట్లు టోల్‌గేట్ రూట్ ఆఫీసర్ రంజిత్‌రెడ్డి తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ ఆదేశాల మేరకు రహదారి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించుకున్న గృహాలు, దుకాణాలు, హోటళ్ల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తొలగింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక పోలీసుల సహకారంతో కాల్వబుగ్గ, సోమయాజులపల్లె గ్రామాలలో ఆక్రమణలను తొలగించినట్లు చెప్పారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి



'మోసగాళ్ల దేశం' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత అమడగుంట్ల కృష్ణారెడ్డి

కోడుమూరు రూరల్: విద్యార్థులు పుస్తకాలకు దగ్గరగా ..స్మార్ట్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకుడు, రిటైర్డ్ ఎస్ఈ అమడగుంట్ల క్రిష్టారెడ్డి సూచించారు. గురువారం అమడగుంట్ల హైస్కూల్లో నిర్వహించిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. పుస్తకాలను చదవడం ద్వారా జ్ఞానం పెంపొందడంతో పాటు, మంచి మంచి విషయాలు తెలుస్తాయన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుడు డాక్టర్ హరికిషన్ రచించిన మోసగాళ్ల దేశం అనే పుస్తకాన్ని హెచ్ఎం అనంతయ్యతో కలిసి అమడగుంట్ల క్రిష్టారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన జిల్లా అధ్యక్షుడు సుధీర్‌కుమార్, ఉపాధ్యాయులు నాగమణి, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే!



మ్యాన్‌హోల్‌లో వాహనం టైరు చిక్కుకున్న దృశ్యం

కల్లూరు: కల్లూరు అర్బన్ పరిధి 21వ వార్డు డాక్టర్స్ కాలనీకి వెళ్లే దారి మధ్యలో మ్యాన్‌హోల్‌పై మూత ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారింది. ఈ దారిపై డాక్టర్స్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ, మహాలక్ష్మి నగర్‌కు చెందిన ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. మ్యాన్‌హోల్‌కు మూత లేకపోవడంతో ప్రయాణికులు భయం భయంగా వెళ్లాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు, ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కర్నూలు(రాజ్‌విహార్): ప్రయాణికుల సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం సాయంత్రం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కర్నూలు-2డిపో మేనేజరు సర్దార్ హుసేన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ డిపో పరిధిలోని ప్రయాణికులు ఫోన్ 9959225794 నంబరుకు సంప్రదించి పరిష్కారం పొందవచ్చని సూచించారు.

హాకీ స్టిక్స్, టీషర్టుల పంపిణీ

కర్నూలు: నగరపాలక మున్సిపల్ హైస్కూల్ 1985-86 బ్యాచ్ విద్యార్థులు హాకీ క్రీడాకారులకు టీషర్టులు, హాకీ స్టిక్‌లను పంపిణీ చేశారు. స్థానిక మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుధీర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు క్రీడాకారులకు హాకీ స్టిక్స్, టీషర్టులు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రమేష్, అబ్దుల్లా, రఘునాథ్, శేఖర్, మల్లికార్జున, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతో అన్ని వర్గాలకు సమన్యాయం





ఎల్‌కే తండాలో వృద్ధుడి సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

- సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం
- ఎల్‌కే తండాలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి ఘనస్వాగతం

గడివేముల: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకూ మేలు చేకూర్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్‌కే తండా గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలో తాగునీరు, విద్యుత్ సమస్య, రేషన్ సక్రమంగా అందడం లేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. నాలుగున్నరేళ్ల పాలనలో పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. గత టీడీపీ పాలనలో చంద్రబాబునాయుడు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి హామీని పక్కాగా అమలు చేసి జనం గుండెల్లో చోటు సంపాదించుకున్నారన్నారు. సంక్షేమ పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, వైస్ ఎంపీపీ కాలునాయక్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శివమల్లేశ్వరరప్ప, జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన్ శిరుప శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ ఏఈ మూర్తి, సర్పంచ్ లక్ష్మిబాయి, గని ఉప సర్పంచ్ శివానందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

గడివేముల: మండల పరిధిలోని గని మజారా గ్రామం వైకే తండా ఆర్చ్ నుంచి రంగల్ దర్వేశ్ ఖాద్రి దర్గా వరకు 3.5 కి.మీ మేర రూ.1.80 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి గురువారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఎంపీపీ నాగమద్దమ్మ, గని ఉప సర్పంచ్ శివానందరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. మజారా గ్రామం కావడంతో గత ప్రభుత్వాలు రోడ్డు నిర్మాణం గురించి పట్టించుకోలేదు. గ్రామస్తుల ఇబ్బందులను ఎమ్మెల్యే కాటసాని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగస్వామి, రంగల్ దర్వేశ్‌ఖాద్రి భక్తులు, వైకే తండా గ్రామస్తుల రహదారి సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందన్నారు. అభివృద్ధి పనుల్లో పాణ్యం నియోజకవర్గం ముందంజలో ఉందని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మేఘనాథరెడ్డి, రవీంద్రారెడ్డి, కత్తి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



గొల్లలదొడ్డిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్, నాయకులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



కోడుమూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు

కర్నూలు సిటీ: పేదల ఆర్థికాభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కోడుమూరు ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్ పేర్కొన్నారు. కర్నూలు రూరల్ మండల పరిధిలోని దిన్నెదేవరపాడు గ్రామంలో గురువారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి? కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు, మండల పరిషత్ అధ్యక్షురాలు వెంకటేశ్వరమ్మ హాజరయ్యారు. ముందుగా గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. సచివాలయంలో ఆ గ్రామానికి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అన్ని వర్గాల్లోని పేదలకు సీఎం జగనన్న సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. దిన్నెదేవరపాడు గ్రామానికి సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.32,09,69,855 లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ అనురాధ, మండల కన్వీనర్ మహబూబ్ బాషా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు వాసు, నాయకులు హరినాథ్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వేణుగోపాల్, శేషన్న, విద్యాసాగర్,పాల్గొన్నారు.

బాబు అంటే మోసం..జగనన్న అంటే నమ్మకం

టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అంటే మోసం అని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే నమ్మకం అని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ పేర్కొన్నారు. అవసరం మేరకు ఎవరినైనా మభ్యపెట్టి మోసగించే నైజం బాబు సొంతమని...ఇచ్చిన మాట కోసం ఎందాకైనా వెళ్తేరానే నమ్మకం జగనన్నపై ప్రజలకు ఉందని స్పష్టం చేశారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో చంద్రబాబు మరోమారు మభ్యపెట్టేందుకు కుట్రలు పన్నుతారని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. గత టీడీపీ పాలకులు గ్రామంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి స్థలాలను చూపించలేకపోయారని, రెండు రోజుల్లో సర్వే పూర్తి చేయించి స్థలాలు చూపిస్తానని హామీ ఇచ్చారు.

సి.బెళగల్: రాష్ట్ర ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. సి.బెళగల్ మండలంలోని గొల్లలదొడ్డిలో గురువారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. సచివాలయం ద్వారా గ్రామ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, లబ్ధి వివరాలను ఎమ్మెల్యే తెలిపారు. గ్రామానికి, గ్రామ ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.9,47,68,081 లబ్ధి చేకూరిందని వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సీఎం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంక్షేమ బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ఎం బాషా, నాయకులు తిరుమలరెడ్డి, రఘురెడ్డి, లోకేష్, సూర్యచంద్ర, ఆనందం, నాగరత్నం, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు రూరల్: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎంపీటీసీ సభ్యురాలు మణి అన్నారు. గురువారం కోడుమూరులోని గ్రామ సచివాలయం-5లో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, సీఎం జగన్ చేసిన మేలును ప్రజలకు వివరించడంతో పాటు, 33 సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగాను సచివాలయం పరిధిలో లబ్ధి పొందిన వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈఓఆర్డీ మంజుల, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఇన్‌చార్జ్ లాయర్ ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు సువర్ణరెడ్డి, సంయుక్త కార్యదర్శి శాషావలి, స్థానిక నాయకులు మధుమోహన్‌రెడ్డి, అద్దుగల రాజశేఖరరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మధు, బలరాం, ఏకాంబరం, కర్ణ, సోమశంకర్ యాదవ్ పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదల ఆర్థికాభివృద్ధి

గూడూరు రూరల్: పేదల ఆర్థికాభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎమ్మెల్యే సుధాకర్ పేర్కొన్నారు. గూడూరులోని ఐదవ వార్డులో గురువారం నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్న, ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగనన్నకే దక్కిందన్నారు. రానున్న రోజుల్లో టీడీపీ నాయకులు మోసపూరిత మాటలు, హామీలను గుప్పిస్తారని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రజల వద్దకు పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కోరారు. నాయకులు వెంకటేశ్వర్లు, పీఎస్ అస్లాం, లక్ష్మన్న, అబేలు, ఖలీల్, విజయుడు, మద్దిలేటి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలుద్దాం



ఉలిందకొండలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



కాల్వబుగ్గలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



కల్లూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్లు, నాయకులు

కల్లూరు: అర్హతే ప్రమాణికంగా ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఈశ్వరయ్య, జేసీఎస్ కన్వీనర్ ఇన్‌చార్జ్ కేశవరెడ్డి అన్నారు. గురువారం ఉలిందకొండ గ్రామ సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగనన్నే మళ్లీ ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని ఈఓఆర్డీ రవికిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్ 99 శాతం హామీలను నెరవేర్చారని వివరించారు. గ్రామంలో అర్హులైన వారందరికీ పార్టీలు, రాజకీయాలు, వర్గాలు, కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించామని వివరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ సుంకులమ్మ, నాయకులు రమణారెడ్డి, వెంకటరమణ, మత్స్య సహకార సంఘం నాయకులు శ్రీనివాసులు, శీనయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని కల్లూరు అర్బన్ క్లస్టర్-1 అధ్యక్షుడు భీమ శంకర్‌రెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జ్ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు అర్బన్ 29వ వార్డులో 'ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగన్ మళ్లీ ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్పొరేటర్లు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, నారాయణరెడ్డి వార్డు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. గత టీడీపీ పాలనకు, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న పాలనకు తేడాను ప్రజలు గమనించాలన్నారు. అనంతరం వార్డులో జెండావిష్కరణ చేశారు. నాయకులు తిరుపాల్, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

అలాగే కల్లూరు అర్బన్ 34వ వార్డులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. కల్లూరు అర్బన్ క్లస్టర్-2 అధ్యక్షుడు శ్రీనివాసులు, జేసీఎస్ ఇన్‌చార్జ్ ఎ.హనుమంతురెడ్డి, కార్పొరేటర్ వెంకటేశ్వర్లు, కో-ఆప్షన్ సభ్యులు కృష్ణమూర్తి హాజరై 87వ వార్డు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అనంతరం వార్డులో జెండావిష్కరణ చేశా రు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాల్వ-2 సచివాలయం పరిధిలోని కాల్వబుగ్గలో 'ఏపీకి సీఎం జగనే మళ్లీ ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఈఓఆర్డీ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీరెడ్డి చెన్నారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్‌బాష, కాల్వ చిన్న వెంకటేశర్లు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూనే, మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని గెలిపించుకుందామని ప్రచారం సాగించారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్



మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్

కర్నూలు సిటీ: వైఎస్సార్‌సీపీ ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందని, సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందజేశారని కోడుమూరు ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్ అన్నారు. కర్నూలు రూరల్ మండల పరిధిలోని గార్గేయపురంలో గురువారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఆయా కాలనీల మహిళలు ఎమ్మెల్యే ఘనంగా స్వాగతం పలికారు. ప్రతిఒక్కరినీ పలుకరిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు సమస్యలపై ఆరా తీశారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అర్హత ఉండికూడా సంక్షేమ పథకాలు అందని పేదలు మరోమారు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే మీ ముందుకు వచ్చామని చెప్పారు. వైద్యం, విద్య, వ్యవసాయ రంగాలకు సీఎం జగనన్న అత్యధిక ప్రాధాతనిస్తున్నారని, పాలనలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య అందజేసేందుకు నాడు-నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేశారని, ఆసుపత్రులను అభివృద్ధి చేయడంతోపాటు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో ఇళ్ల వద్దనే రోగులకు వైద్య అందజేస్తున్నారని, పెట్టుబడి సాయం నుంచి దిగుబడులు అమ్ముకునేంత వరకు రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని వివరించారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యే అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేసి పిల్లలకు పెట్టే పౌష్టికాహారం, కోడి గుడ్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అజాంఖాన్, ఎంపీటీసీ జ్యోతిలత, విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు రవిశాస్త్రీ, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు డి.వాసు, నాయకులు మోజెస్, ప్రకాశం, యేసురత్నం, లావన్న, సురేష్, శేఖర్, రామకృష్ణ, అనిల్, వెంకట్, శివుడు, చందు, సాగర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలతో సమావేశం

కర్నూలు సిటీ: మండల పరిధిలోని ఉల్చాల గ్రామ సచివాలయంలో ఆర్డీఓ హరిప్రసాద్ గురువారం బూత్‌లెవల్ ఆఫీసర్లతో సమావేశమయ్యారు. ముసాయిదా ఓటరు జాబితాలోని తప్పులను సరిచేయాలని ఆయన సూచించారు.

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న పీడీ సలీంబాషా

కోడుమూరు రూరల్ : మహిళలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని డీఆర్‌డీఏ వైకేపీ పీడీ సలీం బాషా సూచించారు. గురువారం కోడుమూరులోని మండల మహిళా సమాఖ్య భవనంలో 'ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం-మహిళలు జీవనోపాదులను మెరుగుపరుచుకునే' అంశాలపై తొమ్మిది మండలాల ఏపీఎంలు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం బాషా మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం వైఎస్సార్ చేయూత, ఆసరా వంటి పథకాలను అమలు చేయడంతో పాటు, పొదుపు సంఘాల ద్వారా విరివిగా రుణాలను అందజేస్తోందన్నారు. మహిళలు ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని జీవనోపాదులను మెరుగుపరచుకుని మహిళా సాధికారతకు కృషి చేయాలని సూచించారు. అనంతరం శిక్షకులు జీవనోపాదులు మెరుగుపరుచుకునేందుకు అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీపీఎం అబ్దుల్ రహిమాన్, ఏపీఎం పుష్పావతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి, ఆయా మండలాల ఏపీఎంలు, సీసీలు, వీవోఏలు, మహిళలు పాల్గొన్నారు.

కె.నాగలాపురంలో 'జగనన్నకు చెబుదాం'

గూడూరు రూరల్: మండల పరిధిలోని కె.నాగలాపురంలో గురువారం తహసీల్దార్ వెంకటరమణ జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం లేదా గురువారం ఓ గ్రామాన్ని ఎంపిక చేసుకుని గ్రామస్థాయిలో స్పందన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి గడువులోగా పరిష్కారం చూపుతామని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాముడు, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసనాయక్, ఈఓఆర్‌డీ మధులత, ఏపీఎం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో గ్రంథాలయాలు కీలకం



గడివేములలో రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



పాణ్యంలో మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

గడివేముల: సమాజాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర కీలకం అని గ్రంథాలయాధికారి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గురువారం 56వ గ్రంథాలయాల వారోత్సవాలలో భాగంగా ఉద్యమకారుల సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాల అవసరాన్ని ఆనాడే గుర్తించి ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటి మహనీయులు సాగించిన ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు. గ్రంథాలయాల ద్వారా ప్రజలు, విద్యార్థులు విజ్ఞానాన్ని పొందవచ్చన్నారు. గ్రంథాలయ సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఓర్వకల్లు: గ్రంథాలయాల అభివృద్ధి కోసం పోరాడిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని హెచ్ఎం ప్రాణేశ్‌కుమార్ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాలలో భాగంగా గురువారం నన్నూరు శాఖ గ్రంథాయాధికారి కౌసల్య ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో మహనీయులు ఎస్ఆర్ రంగనాథన్, పాత్తూరు నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాణ్యం: మహనీయుల జీవిత విశేషాలను చిన్నారులు తెలుసుకోవాలని పశుసంవర్ధకశాఖ ఏడీఏ కమలాకర్ సూచించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం పాణ్యం గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసిన గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, పాతూరు నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, వావిలాల గోపాలక్రిష్ణ సేవలను వివరించారు. ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష రగిల్చేందుకు గ్రంథాలయ ఉద్యమం దోహదపడిందన్నారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి భాగ్యలక్ష్మి, పాఠకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యత



లబ్ధిదారురాలితో వివరాలు తెలుసుకుంటున్న హేమసుందర్

ఓర్వకల్లు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయ గణాంక అధికారి హేమసుందర్ అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య ఆరోగ్య సేవలపై గత నాలుగు రోజులుగా జాతీయ కుటుంబ ఆరోగ్య సేవా ఆధ్వర్యంలో మండలంలోని శకునాల గ్రామంలో జరుగుతున్న ఎన్‌సీడీసీడీ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సేవలు సకాలంలో అందుతున్నాయా? లేదా? అని సర్వే బృందాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు, పెద్దల్లో సంక్రమించే టీబీ, కుష్ఠు, బీపీ, షుగర్ వంటి వ్యాధులకు చికిత్సతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, 104 వాహన సేవలు, ఆరోగ్య బీమా పథకాలు సక్రమంగా అందుతున్నట్లు సర్వేలో గుర్తించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసమూర్తి, సూపర్‌వైజర్ ప్రకాష్‌రావు, టీమ్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, సచివాలయ ఏఎన్ఎం సుమిత్ర, ఆశావర్కర్లు ఉన్నారు.